అక్షర దర్బార్
వెల ₹5
www.aksharadarbar.com
voice of the people
గురువారం 3, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :47 | పేజీలు :05

## సన్న బియ్యంపై ఫిర్యాదులు రావొద్దు

- పథకాన్ని పకడ్బందీగా అమలుచేయాలి
- అధికారులకు హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాలు
- దామెరలోని రేషన్ షాపు తనిఖీ..



## నిలిపివేయాలి..

- కంచ గచ్చిబౌలి భూముల కేసులో తెలంగాణ సర్కార్‌కు సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు
- హెచ్‌సీయూలో విద్యార్థులు సంబురాలు



# కాంగ్రెస్‌లో అసమ్మతి!


## ఝాన్సీరెడ్డి తీరే కారణమని ప్రచారం

పాలకుర్తి కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గమంటున్నాయి. పాత, కొత్త నేతల మధ్య ఆధిపత్య పోరు పతాకస్థాయికి చేరుతోంది. ప్రధానంగా నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తీరుపై సీనియర్ నేతలు గుర్రుగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఏళ్ల నుంచి పార్టీనే నమ్ముకొని, పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న వాళ్లను కాదని, కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారంటూ అసంతృప్తితో రగిలిపోతున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు ఇదే పరిస్థితి నెలకొగుతున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే కొందరు అసమ్మతి నేతలు ఝాన్సీరెడ్డి తీరుపై ఇప్పటికే హైకమాండ్‌కు ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. ఎర్రబెల్లి దయాకర్‌రావు లాంటి ఓటమి ఎరుగని సీనియర్ నేతను ఓడించడమేగాక, పార్టీ కోసం కష్టపడిన నాయకులకు సరైన గుర్తింపు, ప్రాధాన్యం దక్కడం లేదనే సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు సమాచారం. ఈ పరిణామాలన్నీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

- అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి

- నియోజకవర్గ ఇన్‌చార్జి శైలితో సీనియర్ల నారాజ్
- వలసొచ్చిన వాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ గుర్రు
- నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ సేమ్ సీన్
- స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం తప్పదంటూ పాలకుర్తి కేడర్ ఆవేదన

2లో..





## రేణుక, సుధీర్‌ది బూటకపు ఎన్‌కౌంటర్

- పోలీసులు పట్టుకొని హింసించి చంపారు
- చైతే మరణం ఉద్యమానికి తీరని లోటు
- ఎస్‌జడ్‌సీ తలవంచి కామ్రేడ్‌కు వినమ్ర శ్రద్ధాంజలి అర్పిస్తుంది
- మావోయిస్టుల సంచలన లేఖ

5లో..

మావోయిస్టు అగ్రనేతలు రేణుక, సుధీర్‌లది బూటకపు ఎన్‌కౌంటర్ అని మావోయిస్టు పార్టీ పేర్కొంది. రేణుక, సుధీర్ ఇద్దరు కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఇంద్రావతి నది ఒడ్డున పట్టుకొని విచారించి, హింసించి, హత్య చేశారని ఆరోపించారు. 35 ఏళ్లపాటు మావోయిస్టు పార్టీలో ఇద్దరూ కీలక పాత్ర పోషించారని కొనియాడింది. భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్లకు తెగబడుతున్న వేళ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పేర సంచలన లేఖను విడుదల చేసింది.

- అక్షరదర్బార్, వరంగల్

## భార్యే హంతకురాలు

- ప్రియుడితో కలిసి భర్త హత్యకు పథకం
- సుపారీ గ్యాంగ్‌తో కలిసి దారుణం
- వీడిన పార్థసారథి హత్య కేసు
- పోలీసుల అదుపులో ఇద్దరు.. పరారీలో మరో నలుగురు నిందితులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

5లో..




## సోనియాను కలిసిన సురేఖ

కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను గురువారం ఢిల్లీలో రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మర్యాదపూర్వకంగా కలశారు. మంత్రి సురేఖను చూడగానే ఎలా ఉన్నారు అంటూ సోనియాగాంధీ మంత్రి కొండా సురేఖను పలకరించారు. ఈ సందర్భంగా సోనియా గాంధీ గారితో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు, సమకాలీన అంశాల పైనే మంత్రి సురేఖ చర్చించారు.

- అక్షరదర్బార్, వరంగల్



4లో..

## రజతోత్సవ పాటను ఆవిష్కరించిన కేసీఆర్



2లో..

గురువారం
03.04.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్ voice of the people తెలుగు దినపత్రిక

# కాంగ్రెస్ లో అసమ్మతి



## ఝాన్సీరెడ్డి తీరే కారణమని ప్రచారం

- నియోజకవర్గ ఇన్ చార్జి శైలితో సీనియర్ల నారాజ్
- వలసొచ్చిన వాళ్లకే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ గుర్రు
- నియోజకవర్గంలోని ఆరు మండలాల్లోనూ సేమ్ సీన్
- స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభావం తప్పదంటూ పాలకుర్తి కేడర్ ఆవేదన

అక్షరదర్బార్, ప్రత్యేక ప్రతినిధి : పాలకుర్తి కాంగ్రెస్‌లో వర్గ విభేదాలు భగ్గుమంటున్నాయి. పాత, కొత్త నేతల మధ్య ఆధిపత్య పోరు పతాకస్థాయికి చేరుతోంది. ముఖ్యంగా నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తీరుపై సీనియర్ నేతలు గుర్రుగా ఉన్నారనే ప్రచారం జరుగుతోంది. ఏళ్ల నుంచి పార్టీనే నమ్ముకొని, పార్టీ బలోపేతం కోసం పని చేస్తున్న వాళ్లను కాదని, కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యం ఇస్తున్నారంటూ అసంతృప్తితో రగిలిపోతున్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో దాదాపు ఇదే పరిస్థితి నెలకొనుతున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే కొందరు అసమ్మతి నేతలు ఝాన్సీరెడ్డి తీరుపై ఇప్పటికే హైకమాండ్‌కు ఫిర్యాదులు చేసిన సంగతి తెలిసిందే. ఎర్రబెల్లి దయాకర్‌రావు లాంటి ఓటమి ఎరుగని సీనియర్ నేతను ఓడించడమేగాక, పార్టీ కోసం కష్టపడిన నాయకులకు సరైన గుర్తింపు, ప్రాధాన్యం దక్కడంలేదనే సీనియర్ కాంగ్రెస్ నాయకులు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నట్లు సమాచారం. ఈ పరిణామాలన్నీ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### తొర్రూరులో ఆ ఇద్దరు జట్టు..

తొర్రూరు మండలానికి చెందిన హనుమాండ్ల తిరుపతిరెడ్డికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి కట్టబెట్టడం వివాదాస్పదమైంది. ఝాన్సీరెడ్డి తన కుటుంబ సభ్యుడికే పదవి ఇప్పించుకున్నారన్న ఆరోపణలు వచ్చాయి. తిరుపతిరెడ్డి నియామకంపై మండలానికి చెందిన సీనియర్ నేత, గతంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసిన నిరంజన్ రెడ్డి తీవ్ర అసంతృప్తికి గురయ్యారనే ప్రచారం జరిగింది. అదేవిధంగా ఎన్నికలకు ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పీఏసీఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ కాకిరాల హరిప్రసాద్, తొర్రూరు మండలం మడిపల్లి గ్రామానికి చెందిన రామసహాయం కృష్ణ కిషోర్‌రెడ్డి సైతం ఝాన్సీరెడ్డి తీరుతో అసమ్మతి నేతలుగా జట్టుకట్టారు. ఈక్రమంలోనే కొన్ని కారణాలతో మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డిని ఇటీవల ఝాన్సీరెడ్డి దూరంపెట్టినట్లు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన ఆయన అలకవహించినట్లు సమాచారం. మొత్తంగా వారు పదవులు రానివాళ్లతోపాటు పదవులు పొందిన వారు సైతం ఎడమొహం పెడమొహంగా ఉంటుండటంతో ఝాన్సీరెడ్డి ఒకింత అసహనానికి గురవుతున్నట్లు సమాచారం.

### పీసీసీ పెద్దలకు పెద్ది కృష్ణమూర్తి ఫిర్యాదు

దేవరుప్పల మండలంలో సీనియర్ నేతగా ఉన్న పెద్ది కృష్ణమూర్తిని అసెంబ్లీ ఎన్నికల తర్వాత మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవి నుంచి తప్పించారు. ఆయన స్థానంలో నల్ల శ్రీరాములును అధ్యక్షుడిగా ప్రకటించారు. దీంతో ఝాన్సీరెడ్డి తీరుపై పెద్ది కృష్ణమూర్తిని తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. అనుచరులతో గాంధీభవన్‌కు వెళ్లి ఝాన్సీరెడ్డిపై పీసీసీ పెద్దలకు ఫిర్యాదు చేయడం కలకలంరేపింది. అంతేగాక మండలంలో ఝాన్సీరెడ్డి వర్గానికి దూరంగా ఉండటమేగాక ఆమెకు వ్యతిరేకంగా పోటీగా కార్యక్రమాలు చేపడుతున్నారు. అదే మండలానికి చెందిన ఓయూ విద్యార్థి నేత ఇప్ప వృద్ధీరెడ్డి కూడా ఝాన్సీరెడ్డిపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. పాలకుర్తి మండలంలో పాత, వలస వచ్చిన నేతల మధ్య వర్గ పోరు కొనసాగుతూనే ఉంది. కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్ తనకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని లోకల్ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఇక రాయపర్తి మండలంలోనూ కాంగ్రెస్ నేతల మధ్య పోరు నడుస్తోంది. మాజీ ఎమ్మెల్యే దుగ్యాల శ్రీనివాస్‌రావు, గతంలో ఇన్‌చార్జిగా పనిచేసిన జంగా రాఘవరెడ్డి వర్గానికి చెందిన బిల్లా సుధీర్‌రెడ్డి గతంలో కాంగ్రెస్.. తర్వాత బీఆర్ఎస్.. ఇటీవల మళ్లీ కంగ్రెస్‌లో చేరారు. దీంతో ఇక్కడా పాత, కొత్త నేతల మధ్య ఆధిపత్య పోరు నడుస్తోంది. కొడకండ్ల మండలంలోనూ ఇదే తంతు కొనసాగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్ నుంచి వచ్చిన వలస నాయకులతో సీనియర్ కాంగ్రెస్ నాయకులకు మధ్య వార్ కొనసాగుతోంది. పెద్ద వంగర మండలంలోనూ వలస వచ్చిన నేతలకు, పాత కాంగ్రెస్ నేతలకు మధ్య వర్గపోరు కొనసాగుతున్నట్లు సమాచారం. గతంలో దుగ్యాలకు, జంగాకు సన్నిహితంగా ఉండే వారిని ప్రస్తుతం ఝాన్సీరెడ్డి దూరం పెడుతోందన్న భావన నాయకులు, కేడర్‌లో కనిపిస్తున్నట్లు సమాచారం.

# రహదారులను బాగుచేయండి

- భూపాలపల్లికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలి
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి



అక్షరదర్బార్, వరంగల్: కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఢిల్లీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కలిశారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధితోపాటు వివిధ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులపై కేంద్రమంత్రికి కావ్య వినతిపత్రం సమర్పించారు. NH-163 జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని గ్రామాల్లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు మంజూరు చేయాలని కోరారు. కొన్ని గ్రామాల్లో సర్వీస్ రోడ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అందుకు సంబంధించి భూసేకరణ కూడా పూర్తయిందని వెల్లడించారు. వెంటనే సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భూపాలపల్లి పట్టణానికి బైపాస్ రోడ్డు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కడియం కావ్య కోరారు. గనులు, అడవులతో సహజ వనరులు సమృద్ధిగా ఉన్న జయశంకర్ భూపాలపల్లిలో పారిశ్రామిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నందున ట్రాఫిక్ పెరిగిపోయి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని వివరించారు. ఈ సమస్య పరిష్కార దిశగా భూపాలపల్లి పట్టణం చుట్టూ బైపాస్ రహదారిని 2024-25 వార్షిక ప్రణాళికలో చేర్చాలని, దాని నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించాలని అభ్యర్థించారు. దీంతో ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు, భూపాలపల్లిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి, భూపాలపల్లి ప్రాంతం పూర్తి ఆర్థికాభివృద్ధికి ఈ ప్రాజెక్ట్ చాలా ముఖ్యమైనదని వివరించారు. తన అభ్యర్థనల పట్ల కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించారని ఎంపీ కావ్య తెలిపారు. వెంటనే డీపీఆర్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారని తెలియజేశారు.

## బాధిత కుటుంబానికి ఎల్ఓసీ అందజేత

అక్షర దర్బార్,తొర్రూరు : నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు గ్రామానికి చెందిన శ్రీసాయి శ్రేయాన్స్ అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరగా, వారి కుటుంబ సభ్యులు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 8,00,000 ఎల్ఓసీని మంజూరు చేయించారు. మంజూరైన ఎల్ఓసీని బాధిత కుటుంబానికి అందజేశారు.



## కాంగ్రెస్ సర్కార్ పై ఇక సమరమే..

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి
- జిల్లా పదాధికారుల సమావేశంలో శ్రేణులకు దిశానిర్దేశం

అక్షరదర్బార్, వరంగల్: అసమర్థ కాంగ్రెస్ సర్కార్‌పై ఇక సమరమేనని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి అన్నారు. వరంగల్ జిల్లా ధర్మారంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ అధ్యక్షతన జిల్లా స్థాయి పదాధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా కొల్లి మాధవి హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేలా ఉద్యమ కార్యాచరణ రూపొందించి ముందుకు వెళ్లాలని బీజేపీ నిర్ణయించిందన్నారు. రైతులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, నిరుద్యోగ, యువత ఇలా అన్ని వర్గాల ప్రజల సమస్యలపై పోరాడాలని తీర్మానించినట్లు తెలిపారు. ఈనెల 6వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం, సంస్థాగతంగా చేయవలసిన కార్యక్రమాలపై వివరించారు.



## రజతోత్సవ పాటను ఆవిష్కరించిన కేసీఆర్

అక్షరదర్బార్, హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించారు. రచయిత, గాయకుడు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ రచించి గానం చేసిన బండెనక బండి కట్టి – గులాబీల జెండ పట్టి బీఆర్ఎస్ రజతోత్సవ పాటను పార్టీ అధినేత కేసీఆర్ గురువారం ఎర్రవెల్లి నివాసంలో ఆవిష్కరించారు. నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ ప్రస్థానాన్ని పేర్కొంటూ రజతోత్సవం సందర్భంగా పాటలు, కళారూపాల్ని రూపొందించాలని ఈ సందర్భంగా పార్టీ అధినేత కేసీఆర్ రసమయికి సూచించారు.



## వరంగల్ ఎయిర్ పోర్టుకు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

- నర్సంపేట కురుమ సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి.
- ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

అక్షర దర్బార్, నర్సంపేట : వరంగల్ జిల్లాలో ఏర్పాటు చేసే విమానాశ్రయానికి తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలనినర్సంపేట కురుమ సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం దొడ్డి కొమురయ్య 98 వ,జయంతి వేడుకలను నర్సంపేట డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.నర్సంపేట కురుమ సంఘం డివిజన్ కమిటీ అధ్యక్షుడు బుడగొండ బిక్షపతి. ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో డివిజన్ లోని వివిధ గ్రామాల నుండి కురుమ కులస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి డోలు చప్పులతో దొడ్డి కొమురయ్య విగ్రహానికి నివాళులు అర్పించి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బిక్షపతి మాట్లాడుతూ కొమురయ్య ఆశయసాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా చొరవ చూపి దాతగా నిలిచిన అమ్మ కిరణ్ కి గొల్ల కురుమలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో గొల్ల కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కంకల రాజు పాల్గొన్నారు.



## శివాలయ నిర్మాణానికి రూ. 2,00,116 విరాళం

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం నవాబుపేట గ్రామంలో శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మింప తలపెట్టిన శివాలయ నిర్మాణ కార్యక్రమానికి దాతల నుండి భారీగా విరాళాలు అందుతున్నాయి. బుధవారం చిట్యాల మండల కేంద్రానికి చెందిన బీరువాలు నిర్మల త్రిలోక్ రెడ్డి దంపతులు రూ. 200116 విరాళంగా ప్రకటించారు. కార్యక్రమంలో శివాలయ కమిటీ అధ్యక్షులు కసిరెడ్డి రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మోతుకూరి నరేష్, ప్రధాన కార్యదర్శి సర్వ శరత్, కోశాధికారి మందల రాఘవరెడ్డి, కమిటీ సభ్యులు కొక్కుల సారంగం, తీగల నాగరాజు, తిప్పణవేణి రవి, బొమ్మ శంకర్, అనగాని రాజయ్య, మోతుకూరి రాజు, కాల్వ సమ్మిరెడ్డి, చెక్క నర్సయ్య, .ప్రధాన అర్చకులు రఘునందన్ శర్మ పాల్గొన్నారు.

# నిర్లక్ష్యం నీడన ప్రభుత్వ పాఠశాలలు

- సమయపాలన పాటించని ఉపాధ్యాయులు
- ఆరుబయట కూర్చొని ఎదురుచూస్తున్న విద్యార్థులు



అక్షర దర్బార్, కేసముద్రం: సర్కారు బడులకు సమయపాలనే లేకుండా పోతుంది.స్థానికంగా ఉండాల్సిన ఉపాధ్యాయులు ఇతర ప్రదేశాల నుంచి రావడంతో సమయానికి ప్రార్థన చేయని పరిస్థితి నెలకొంది.దీంతో విద్యార్థులు ఉపాధ్యాయుల కోసం ఆరుబయట కూర్చుని ఎదురు చూడాల్సిన దుస్థితి నెలకొంది.మార్గదర్శకులైన ఉపాధ్యాయులే ఇలా వ్యవహరిస్తే విద్యార్థులు భవిష్యత్తులో సమయాన్ని ఎలా సద్వినియోగం చేసుకుంటారని తల్లిదండ్రులు వాపోతున్నారు. కేసముద్రం మండలం రాజీవ్ నగర్ తండాలోని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులకు ఆడిందే ఆట పాడిందే పాట.ఇష్టం వచ్చినప్పుడు రావడం వెల్లడం జరుగుతుందని తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తీరు పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పాఠశాలలో ప్రతి రోజు ఉదయం ఎనిమిది గంటలకు ప్రార్థన జరగాలి,కానీ ఉపాధ్యాయులు 10 గంటల తరువాతే పాఠశాలకు హాజరవుతున్నారు.లక్షలకు లక్షలు జీతాలు తీసుకుంటూ నిరుపేద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడానికి ఉపాధ్యాయులకు ఎందుకింత బద్ధకమో అని విద్యార్థి సంఘాల మండిపడుతున్నారు.ఉపాధ్యాయుల తీరుతో భవిష్యత్తులో నిరుపేద పిల్లలకు చదువు ఓ అందని ద్రాక్షగా మారే ప్రమాదం ఉందని మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ఉపాధ్యాయులకు ఎప్పటికప్పుడు దిశా నిర్దేశం చేయాల్సిన మండలాధికారి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కాని పరిస్థితి ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.ఇదే తరహాలో కేసముద్రం మండలంలోని వివిధ పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయులు ఇష్టం వచ్చిన రీతిగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు అనేకం వినిపిస్తున్నాయి.సమయం దొరికితే చాలు ఏదో ఒక కారణం చెప్పి ఉపాధ్యాయులు తమ విధులకు దుమ్మాలు కొడుతున్నట్లు మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఉపాధ్యాయుల తీరుతో నిరుపేద విద్యార్థుల బంగారు భవిష్యత్తు ఆగామ్యగోచరంగా మారనుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తూ సమయపాలన పాటించని ఉపాధ్యాయులను సస్పెండ్ చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు...

# నిజమైన అర్హులను గుర్తించండి

**ఎమ్మెల్యే మురళి నాయక్**



అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఇందిరమ్మ ఇండ్ల కోసం నిజమైన అర్హులను గుర్తించాలని ఎమ్మెల్యే మురళి నాయక అన్నారు. గురువారం మహబూబాబాద్ నియోజకవర్గం కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ అధ్యక్షులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న నిజమైన అర్హులను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇల్లు పథకంలో ఉండేలాగా ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ ఇల్లు ఎక్కడైనా నిర్లక్ష్యం చేసి పైసలు వసూలు చేసినా సహించేది లేదని హెచ్చరించారు. న్యాయబద్ధంగా అభివృద్ధి సంక్షేమం కోసం పనిచేయాలని మనం చేసే మంచి పనే పార్టీ భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుందని అన్నారు. గడిచిన 15 నెలల కాలంలో జరిగే అభివృద్ధి రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకి తీసుకెళ్ళేందుకు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో కలెక్టర్ తనిఖీ

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రి లోని టీ హబ్, సెంట్రల్ డ్రగ్స్ స్టోర్, ఎన్.సి.డి సెంటర్, డైస్ బిల్డింగ్ ను పరిశీలించి తదుపరి వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేయబోయే స్కాన్ మిషన్ కోసం ఆసుపత్రి సూపరింటెండెంట్ తో కలిసి పరిశీలించి టీ హబ్ లో ఒక గదిని ఎన్.సి.డి సెంటర్ ఏర్పాటు చేసిన గదులను గుర్తించారు. టీ హబ్ లో రోగుల పట్టికను పరిశీలించి టీ హబ్ లో జరుగుతున్న పరీక్షల గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల మందులు, యాంటీ బయోటిక్స్ ఇతర అత్యవసర వ్యాక్సిన్లను, మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.



## ఆదర్శప్రాయుడు దొడ్డి కొమురయ్య

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆదర్శ ప్రాయుడని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య తెలంగాణ రైతాంగ ఉద్యమంలో విశిష్టమైన పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, బిసి సంక్షేమ అధికారి శైలజ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ చల్లగరిగె గ్రామ కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండలం చల్లగరిగే గ్రామంలో బుధవారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ అధ్యక్షతన యూత్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. యూత్ అధ్యక్షులుగా కట్ల మహేష్, ఉపాధ్యక్షులుగా దూడపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సిరిపేల్లి నరేష్, ప్రధాన కార్యదర్శిగా దూడపక సురేందర్, సహాయ కార్యదర్శులుగా పినగాని సురేష్, గొల్లపెల్లి నగేష్, సెక్రటరీగా అల్లె ప్రవీణ్, ప్రచార కార్యదర్శులుగా గువ్వ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా గొల్లపల్లి అనిల్, దూడపాక లక్ష్మణ్, అల్లె తిరుపతి, దూడపాక రాజు, వేమునూరి రాకేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బండిరాజు మండల యూత్ నాయకులు గోపగాని శివ చిరంజీవి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## సోనియా గాంధీని కలిసిన మంత్రి సురేఖ

అక్షరదర్బార్, వరంగల్: కాంగ్రెస్ పార్టీ అధినేత్రి, పార్ల మెంటరీ పార్టీ ఛైర్ పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గేను గురువారం ఢిల్లీలో రాష్ట్ర అటవీ, పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మర్యాదపూర్వకంగా కలశారు. మంత్రి సురేఖను చూడగానే ఎలా ఉన్నారు అంటూ సోనియాగాంధీ మంత్రి కొండా సురేఖను పలకరిం చారు. ఈ సందర్భంగా సోనియాగాంధీ గారితో తెలంగాణ రాష్ట్ర రాజకీయ పరిణామాలు, సమకాలీన అంశాలపైనే మంత్రి సురేఖ చర్చించారు.



## బీఆర్ఎస్ బహిరంగ సభను జయప్రదం చేయండి

**మానుకోట జిల్లా అధ్యక్షురాలు కవిత**

అక్షర దర్బార్, మహబూబాబాద్ : ఈనెల 27న వరంగల్ ఎలకతుర్తిలో జరగనున్న బీ ఆర్ఎస్ రజోత్సవ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం రోజున మహబూబాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహబూబాబాద్ నియోజకవర్గ సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత హాజరై ప్రసంగిం చారు కవిత మాట్లాడుతూ ఎలుకతుర్తి లో జరిగేటు వంటి బీఆర్ఎస్ రజోత్సవ మహాసభకు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు వేలాదిగా తరలి రావాలని వారు కోరారు సభకు వచ్చేటువంటి కార్యకర్తలకు అన్ని రకా ల ఏర్పాట్లు పార్టీ ఏర్పాటు చేస్తుందని వారు అన్నారు ఈ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మె ల్సీ తక్కలపల్లి రవీందర్ రావు మాజీ ఎమ్మెల్సీ సత్యవతి రా థోడ్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాజీ మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి మార్నేని వెంకన్న పాల్గొన్నారు



## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను పూర్తి చేయాలి

- పరకాల ఎమ్మెల్యే రేవూరి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- శిక్షణ కేంద్రం ఏర్పాట్ల పరిశీలన



అక్షర దర్బార్, పరకాల : మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నైపుణ్యాభి వృద్ధి శిక్షణ కేంద్రం ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారు లను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా మండలం ల్యాదెళ్ల గ్రామంలో సాగునీటి పారుదల శాఖ భవనాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి ఆధ్వర్యంలో వి- హబ్ సహకారంతో ఏర్పాటు చేయనున్న పరకాల స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ఎమ్మెల్యే, కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ త్వరలో ప్రారంభించనున్న మహిళల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రంలో కావాల్సిన అన్ని వనరులు, సదుపాయాలను అధికా రులు త్వరగా సమకూర్చాలన్నారు. డిఆర్డిఓ మేన శ్రీను, ఆర్డీఓ డాక్టర్ కె నారాయణ, తహశీల్దార్ జ్యోతి వరలక్ష్మి , సంబంధిత జిల్లా అధికారులు తది తరులు పాల్గొన్నారు.

## మూడు నవోదయ విద్యాలయాలు ఇవ్వండి

**ఎంపీ పోరిక బలరాం నాయక్**



అక్షర దర్బార్, మహబూబాబాద్ : పార్లమెంటు సమావేశాల్లో భాగంగా గురువారం జీరో అవర్లో మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ సమస్యలపై మాట్లాడారు. తన పార్లమెంట్ పరిధిలో ఆదివాసులతో పాటు ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలు ఎక్కువగా ఉంటారని వారు ఉన్నతమైన చదువులు చదవాలంటే చాలా దూరంలో ఉంటారని వారు అభివృద్ధి చెందాలంటే చదువుకోవడం అవసరం అన్నారు. అందుకు అనుగు ణంగా మూడు కొత్త నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేసి గిరిజన, ఏజెన్సీ ప్రజలను చదువుకు దగ్గర చేసి, ఉన్నత శిఖరాలకు చేరుకునేం దుకు ప్రభుత్వం సహకరించాలని వారు కోరారు

## సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్రానిది

- కొత్త రేషన్ కార్డులు ఇవ్వకుండ జాప్యం
- సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు
- వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వాకం సొమ్ము కేంద్రాన్ని అయితే సోకు రాష్ట్రానిది అన్నట్లుగా ఉందని వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి రానా ప్రతాపరెడ్డి అన్నారు గురువారం భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రాణా ప్రతాప రెడ్డి మాట్లాడారు మాట్లాడారు ముందుగా గత ఐదు సంవత్సరాల నుండి పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత రేషన్ ఇస్తున్నటువంటి భారత ప్రధాని నరేంద్ర మోడీ కి రేషన్ షాప్ ల వద్ద పాలాభిషేకం నిర్వ ఇంచారు అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఈ రేషన్ బియ్యం ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద వస్తున్నట్టు లబ్ధిదారులకు వివరించి అక్కడ ఉన్న కేంద్ర ప్రభుత్వ సహాయాన్ని క్లుప్తంగా వివరించే బోర్డును ప్రజలందరూ వీక్షించే విధంగా రేషన్ షాప్ ముందు అమర్చారు. అనంతరం స్థానిక కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద ప్రతి సంవత్సరం తెలంగా ణకు 10,000 కోట్ల రూపాయలు ఖర్చు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని, రాష్ట్రంలో ప్రతి ఒక్క లబ్ధిదా రునికి ఐదు కిలోల బియ్యం చొప్పున ఇస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఒక కిలోకి మాత్రమే ఖర్చు భరిస్తుందని అంతేకాక రైతుల వద్ద నుండి సేకరించే బియ్యానికి, బియ్యం నింపడానికి సంచులకి, సంచులను కట్టే తాడుకి, రవాణాకి, కూలీలకి కేంద్ర ప్రభుత్వమే డబ్బులు చెల్లిస్తుందని, ఈ ప్రక్రియను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుం టున్న అప్పుకి వడ్డీతో సహ కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది అని వివరించారు.

## సన్న బియ్యం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**దుగ్గొండి ఎంపీడీవో లెక్కల అరుంధతి**

**తొగర్రాయిలో సన్న బియ్యం పథకం ప్రారంభం**

అక్షర దర్బార్, దుగ్గొండి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం ప్రారంభించిన సంఘటన పథకాన్ని అర్హులైన పేదలందరి సద్విని యోగం తీసుకోవాలని దుగ్గొండి ఎంపీడీవో లెక్కల అరుంధతి తెలిపారు గురువారం మండలంలోని తొగరాయి గ్రామంలో పథకాన్ని ఎంపీడీవో అరుంధతి ముఖ్యఅతిథి హాజరై ప్రారంభిం చారు. సందర్భంగా మాట్లాడుతూ పేదలకు పథకాన్ని ప్రారంభిం చడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి ఎంపీడీవో అరుంధతి గారు మరియు తొగర్రాయి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాస చేరాలు, గ్రామ పార్టీ సీనియర్ నాయకులు ఆవుల నర్సింహారెడ్డి, కొత్తపెల్లి తిరుపతి, సద్ది మహేందర్ రెడ్డి, అమ్మ రోహిత్, గిన్నె మోహన్, బుసాని ఏకంబరం, కస్తూరి, చిలువేరు కుమారస్వామి (పెద్దమనిషి ), ఆనందం,కవిరాజు, జన్ను బాబు,స్వామి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు కలవాల శాంతా, , లక్క కవిత, zpss స్కూల్ చైర్మన్ నల్ల శాంతా, యుపిఎస్ స్కూల్ చైర్మన్ చల్లా శైలజ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్ కు ఆక్సిజన్ హెచ్ సీయూ భూములు

**బిఆర్ఎస్ పట్టణ నాయకులు నక్క చిరంజీవి**



అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ రాష్ట్ర రాజధానిలోని హెచ్ సి యు కు అనుసం ధానంగా ఉన్న 400 ఎకరాలు అటవీ భూమి, ఎన్నో వన్య ప్రాణులకు రక్షణగా, రాష్ట్ర రాజధానికి ఆక్సిజన్ అందించే ప్రాణ వాయువు చెరువులు ఉన్న, ఇలాంటి, ఉప యోగపడే ఫారెస్టును అక్రమంగా డెవల ప్మెంట్ అనే పేరుతో రేవంత్ రెడ్డి సర్కార్ అమ్మాలని చూడడం సిగ్గుచేటని బిఆర్ఎస్ పరకాల పట్టణ సీనియర్ నాయకులు నక్క చిరంజీవి అన్నారు. అభివృద్ధి పేరుతో హైదరాబాద్ లగచర్ల ఇలా రాష్ట్రంలో ఎక్కడ పడితే అక్కడ తమ స్వార్థ ప్రయోజనాల కోసం, ఉపయోగించుకోవాలనే దుర్బుద్ధితో ఉపయోగంలో ఉన్నటువంటి భూములను బడా పెట్టుబడిదారి కంపెనీలకు అప్పజెప్పాలని నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని శాంతి యుతంగా పోరాడుతున్న యూనివర్సిటీ విద్యార్థులపై పోలీసులచె లాఠీచార్జి చేయించడం బాధాకరమని అన్నారు.

## ఆర్థిక సాయం

అక్షర దర్బార్,శాయంపేట : మండలంలోని గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన చెంగిలి రాజమౌళి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన యువకులు చెంగిలి రాజమౌళి కుటుంబానికి గ్రామ యువత అండగా మృతుడి కుటుంబానికి రూ.23,500 ఆర్థిక సహాయం అందించారు.



# రేణుక, సుధీర్‌ది బూటకపు ఎన్ కౌంటర్

- పోలీసులు పట్టుకొని హింసించి చంపారు
- చైతే మరణం ఉద్యమానికి తీరని లోటు
- ఎస్‌జడ్‌సీ తలవంచి కామ్రేడ్‌కు వినమ్ర శ్రద్ధాంజలి అర్పిస్తుంది
- మావోయిస్టుల సంచలన లేఖ



అక్షరదర్బార్, వరంగల్: మావోయిస్టు అగ్రనేతలు రేణుక, సుధీర్‌లది బూటకపు ఎన్‌కౌంటర్ అని మావోయిస్టు పార్టీ పేర్కొంది. రేణుక, సుధీర్ ఇద్దరు కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిపారు. ఇంద్రావతి నది ఒడ్డున పట్టుకొని విచారించి, హింసించి, హత్య చేశారని ఆరోపించారు. 35 ఏళ్లపాటు మావోయిస్టు పార్టీలో ఇద్దరూ కీలక పాత్ర పోషించారని కొనియాడింది. భద్రతా బలగాలు వరుస ఎన్‌కౌంటర్లకు తెగబడుతున్న వేళ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ పేర సంచలన లేఖను విడుదల చేసింది. దండకారణ్య విప్లవోద్యమంలో చురుకైన పాత్ర పోషించిన ప్రజా నాయకురాలు, విప్లవ రచయిత్రి, విప్లవ బుద్ధిజీవి రేణుకను కోల్పోవడం మా ఉద్యమానికి తీరని నష్టమని ఆవేదన వ్యక్తంచేశారు. మా ఎస్‌జడ్‌సీ తలవంచి కామ్రేడ్ చైతేకు వినమ్ర శ్రద్ధాంజలి అర్పిస్తుందని, ఆమె కుటుంబం, స్నేహితులకు సానుభూతి వ్యక్తం చేస్తున్నట్లు వికల్ప్ (ప్రవక్త) లేఖలో పేర్కొన్నారు.

## ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

ఛత్తీస్‌గఢ్‌లోని దంతేవాడ జిల్లా భైరాంఘర్ పరిధిలోని బాజీపూర్ బార్డర్ నెల్‌గోడా వద్ద సోమవారం (మార్చి 31) జరిగిన ఎన్‌కౌంటర్‌లో జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండికి చెందిన మావోయిస్టు గుమ్మడవెల్లి రేణుక అలియాస్ భాను అలియాస్ చైతే అలియాస్ సరస్వతి మృతి చెందిన సంగతి తెలిసిందే. రేణుక అంత్యక్రియలు దేవరుప్పుల మండలం కడవెండిలో నిన్న ముగిశాయి. రేణుక మృతదేహాన్ని కడసారి చూసేందుకు పలు విప్లవ, ప్రజా, పౌర హక్కుల సంఘాలు, రాజకీయ పార్టీల నేతలతోపాటు పెద్ద ఎత్తున జనం తరలివచ్చి కన్నీటి నివాళి అర్పించారు. గ్రామ శివారులోని వాగు వద్ద రేణుక అంత్యక్రియలు జరపగా.. ఆమె సోదరుడు ప్రసాద్ చితికి నిప్పంటించారు. కాగా, దండకారణ్యంలో సంపదను దోచి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టాలని కేంద్రం చూస్తోందని విప్లవ, ప్రజా, పౌర హక్కు ల సంఘాల నేతలు మండిపడ్డారు. రేణుక శరీరంపై గాయాలున్నాయని, చిత్రహింసలు పెట్టి చంపేశారని ఆరోపించారు. ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపేయాలని వారు డిమాండ్ చేశారు.

# నిందితుడికి జీవిత ఖైదు

- బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో శిక్ష

అక్షరదర్బార్, వరంగల్ : ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదు శిక్ష పడింది. 2024లో ఓ మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడి బాలిక గర్భం దాల్చిన సంఘటనలోని నిందితుడు గీసుకొండ మండలం మనుగొండ గ్రామంలో జరిగింది. ఈ కేసులో మనుగొండ గ్రామస్తుడు చాపర్తి సాంబయ్య (65) యావజ్జీవ కారాగార శిక్షను విధిస్తూ వరంగల్ ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టు న్యాయమూర్తి జి. ప్రేమలతా రెడ్డి తీర్పును వెల్లడించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడటంలో కీలకంగా నిలిచిన కేసు దర్యాప్తు అధికారి మామూనూర్ ఏసీపీ తిరుపతి, అప్పటి స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాబూలాల్, పీపీ రవికిరణ్, భరోసా సెంటర్ లీగల్ అడ్వైజర్ నీరజతో పాటు గీసుగొండ కోర్టు కానిస్టేబుల్ ను వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ గురువారం అభినందించారు.

# దొంగను పట్టిస్తే రూ.10 వేలు

- నజరానా ప్రకటించిన వర్ధన్నపేట పోలీసులు

అక్షరదర్బార్, వర్ధన్నపేట: వృద్ధురాలిని నమ్మించి ఆమె నుంచి డబ్బు దొంగిలించిన దొంగను పట్టిస్తే నజరానా ఇస్తామని వర్ధన్నపేట పోలీసులు ప్రకటించారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని ఎస్బీఐ బ్యాంక్ లో వృద్ధురాలు నందనం భారతమ్మ (65) బుధవారం రూ.3 లక్షలు విత్ డ్రా చేసుకొని ఇంటికి వెళ్తున్న క్రమంలో గుర్తుతెలియని వ్యక్తి తన వాహనంపై మీ ఇంటివద్ద దింపుతా అంటూ మాయమాటలు చెప్పి స్కూటీ ఎక్కించుకొని ఫిరంగడ్డ వైపు ఆపి దింపి డబ్బుల సంచి తీసుకొని పరారైన విషయం తెలిసిందే. దీంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా రంగంలోకి దిగిన పోలీసులు దొంగను పట్టుకోవడానికి ప్రయత్నాలను ముమ్మురం చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా దొంగ చిత్రాన్ని విడుదల చేసి పట్టించిన వారికి రూ.10,000 వేల నజరానా ప్రకటించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచబడునని వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్ తెలిపారు.

# 9న రాంపురం విగ్రహ ప్రతిష్ఠ

అక్షర దర్బార్,మరిపెడ : యాదవుల ఇలవేల్పు శ్రీ శ్రీ గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపనలో భక్తులు భారీగా పాల్గొనాలని రాంపురం గంగమ్మ తల్లి ఆలయ కమిటీ యాదవ కుల సంఘ పెద్దలు, మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్ తెలిపారు. గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ గంగమ్మ తల్లి ఆలయంలో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన ఆహ్వాన పత్రిక ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 9 నుండి మూడు రోజుల పాటు వేద పండితులు బ్రహ్మశ్రీ అప్పి రవిశంకర్ శర్మ ఆధ్వర్యంలో వేద పండితులతో గంగమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే పై దుష్ప్రచారాలు మానుకోవాలి

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్



అక్షర దర్బార్,తొర్రూరు : పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పై ప్రతిపక్ష నాయకుల దుష్ప్రచారాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ హెచ్చరించారు. గురువారం డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ... వేసవిలో పంటలు ఎండిపోకుండా సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కృషి చేస్తుందని తెలిపారు. ఎమ్మెల్యేను బద్నాం చేసేందుకు బీఆర్ఎస్, బీజేపి నాయకులు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, వివిధ గ్రామాల అధ్యక్షులు వెంకన్న, సోమిరెడ్డి, వెంకటరెడ్డి, యూత్ పట్టణ అధ్యక్షుడు మహేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి, వెంకన్న యాదవ్, శ్రీనివాస్, రమేష్ పాల్గొన్నారు.



# విద్యార్థులపై లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాం

బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్

తొర్రూరులో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

అక్షర దర్బార్,తొర్రూరు : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల అమ్మకాన్ని నిరసిస్తూ ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు చేసిన లాఠీచార్జిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ అన్నారు. విద్యార్థులపై లాఠీచార్జిని నిరసిస్తూ బీజేవైఎం అర్బన్ అధ్యక్షుడు శీలం శ్రీనాథ్ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాగు నవీన్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమిషన్లు దండుకోవడానికి సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మకానికి పెడుతున్నారని ఆరోపించారు. విద్యార్థులపై లాఠీచార్జి చేసిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కాలేజ్ అవుట్ రీచ్ కన్వీనర్ నూకల నవీన్, బీజేవైఎం రూరల్ మండల అధ్యక్షుడు రాజు, జిల్లా, మండల నాయకుడు పప్పుశెట్టి సంతోష్, నడిగడ్డ సందీప్, బొల్లు ప్రవీణ్, మచ్చ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# భార్యే హంతకురాలు

- ప్రియుడితో కలిసి భర్త హత్యకు పథకం
- సుపారీ గ్యాంగ్‌తో కలిసి దారుణం
- వీడిన పార్థసారథి హత్య కేసు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్

అక్షరదర్బార్, మహబూబాబాద్: వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్యచేయించింది భార్య. మహబూబాబాద్ జిల్లాలో నిన్న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ వివరాలు వెల్లడించారు. పార్థసారథి అతడి భార్య తాటి స్వప్నకు మధ్య తరుచూ గొడవలు జరిగేవి. ఈక్రమంలోనే భర్తను ప్రియుడితో కలిసి హత్య చేసేందుకు భార్య తాటి స్వప్న పథకం రచించింది. దంతాలపల్లిలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకులంలో విధులు నిర్వహిస్తున్న పార్థసారథి ఉగాది సెలవులకు మార్చి 28న కొత్తగూడెం ఇంటికి వెళ్లారు. 31న తిరిగి డ్యూటీలో జాయిన్ కోసం దంతాలపల్లి వెళ్తుండగా మహబూబాబాద్ శివారులో సుఫారీ గ్యాంగ్ అడ్డగించి పార్థసారధిని కిరాతకంగా నరికి చంపారు. పార్థసారధి హత్య కేసులో ఇద్దరిని అదుపులోకీ తీసుకున్నారు. మరో నలుగురు పరారీలో ఉండగా, నిందితుల కోసం గాలిస్తున్నామని ఎస్పీ తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీ



అక్షరదర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో గురువారం తహసిల్దార్ సునీత సన్న బియ్యం పంపిణీ ప్రారంభించారు. రేషన్ కార్డు దారులకు సన్న బియ్యాన్ని అందజేశారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోల్నేని లింగారావు, గాజర్ల అశోక్, పోల్నేని రాజేశ్వర్ రావు, కుమారస్వామి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో సన్న బియ్యం పథకాన్ని అమలులోకి తెచ్చిందని, ప్రజలకు సన్న బియ్యం అందజేయాలనే ఉద్దేశంతో ఈ నెల ఒకటి నుంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. సన్న బియ్యం పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జాబ్ మేళా ఏర్పాట్లు పరిశీలన



అక్షర దర్బార్, పరకాల : పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం లలిత కన్వెన్షన్ హాల్ లో నియోజకవర్గం జాబ్ మేళ ఏర్పాట్లను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ లలిత దేవి పరిశీలించినారు. వారి వెంట డాక్టర్ కొక్కొండ దివ్య , పరకాల ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్, సమన్వయ కమిటీ సభ్యులు సోద రామకృష్ణ, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.